www.aakshitha.com

People's voice


# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 08 | సెప్టెంబర్ | 2026 | పేజీలు: 08

## ప్రజలకు చేరువగా
# విజయ డెయిరీ

### విజయ డైరీ పార్లర్‌ను ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విజయ డైరీ పార్లర్‌ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సోమవారం ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి మహబూబ్ నగర్ మండల సమాఖ్య ద్వారా ఈ విజయ డైరీ పార్లర్‌ను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విజయ డైరీకి సంబంధించిన వివిధ పాల ఉత్పత్తులను ఈ పార్లర్‌లో అందుబాటులో ఉంచి విక్రయించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చే అధికారులు, సిబ్బంది, ప్రజలకు ..మిగతా 2లో

# పక్కగా ఓటర్ సవరణ

### హియరింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### ప్రత్యేక సమగ్ర సవరణ పరిశీలకురాలు డా.యోగితా రాణా



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగం గా నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు సహకరించాలని ప్రత్యేక ఓటరు సవరణ పరిశీలకురాలు, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రాణా అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో హియరింగ్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ కె.హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ..మిగతా 2లో




# దొంగ రిజిస్ట్రేషన్ల దందా..!

### మమడ తహసీల్దార్ లీలలు

### ఆఫీసు వేళలు దాటాక రాత్రి 6:30కి రిజిస్ట్రేషన్

### లీగల్ నోటీసును బేఖాతరు చేసిన తహసీల్దార్...!

**మమడ/ నిర్మల్, అక్షిత న్యూస్ :** దొంగ రిజిస్ట్రేషన్ల దందా జోరందుకుంది. అధికారులు తలచుకుంటే ఏదైనా సాధ్యమే అనేందుకు ఈ అక్రమ రిజిస్ట్రేషన్ తంతు తేట తెల్లం చేస్తుంది.మమడ మండలంలో రెవెన్యూ అధికారుల అక్రమాలు రోజురోజుకూ శృతిమించుతున్నాయి. ఆఫీసు ..మిగతా 2లో



# ప్రతిభతోనే ఉన్నత స్థితి

### విద్యార్థుల ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకాకూడదు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** పేదరికం కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కలగకూడదని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి అండగా నిలుస్తున్న స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ప్రశంసించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం ఖమ్మంలో ..మిగతా 2లో

## ఒక్కో సిలిండర్‌కు
# రెండు కిలోల తరుగు

### గ్యాస్ ఏజెన్సీలో అవినీతి

### 30 కేజీలు ఉండాల్సింది

### 26 నుంచి 27 కిలోలే



**వలిగొండ/ అక్షిత న్యూస్:** వలిగొండ మండల కేంద్రంలోని సుమేధ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద సిలిండర్ తీసుకొని బరువు తక్కువగా ఉన్నదనే సందేహంతో వినియోగదారుడు బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు బంధారపు రాములు వెళ్ళి తూకం వేయించి పరిశీలించారు. గ్యాస్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి ఏజెన్సీ సిబ్బంది ముందే తనిఖీ చెయ్యగా ..మిగతా 2లో

## ప్రజలకు చేరువగా విజయ డెయిరీ




**మొదటి పేజీ తరువాయి...**

విజయ డైరీ ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా పార్లర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డీఆర్‌డీఓ నరసింహులు, జిల్లా డైరీ శాఖ డి.డి శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


## ప్రతిభతోనే ఉన్నత స్థితి



**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నత విద్యను అభ్యసిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులకు స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 3,15,000/- ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మేకల వీరాస్వామి శీలం నాగేశ్వరావు (సురక్ష హాస్పిటల్ మేనేజర్) ల చేతులమీదుగా చెక్కును విద్యార్థుల తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్యే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమించి పట్టుదలతో ఎంబీబీఎస్ ఐఐటీ ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని పరిశీలించి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకోవడాన్నిఅభినందించారు.

## ఒక్కో సిలిండర్‌కు రెండు కిలోల తరుగు




**మొదటి పేజీ తరువాయి...**

2.50 కిలోల బరువు తక్కువ రావడం జరిగింది.సిలిండర్ లో ఎటువంటి సమస్య లేదు అని మాకు ఎం తెలియదు ఇండియన్ గ్యాస్ కంపెనీ నుండి అలానే వస్తుంది అని మేనేజర్ తెలియజేసారు. సాధారణంగా సిలిండర్ పంపిణీ సమయంలో బరువు పరిశీలించిన తర్వాతే వినియోగదారులకు అందించాల్సి ఉన్నప్పటికీ, చాలా సందర్భాల్లో తూకం వేయకుండానే సిలిండర్‌ను ఇంటి వద్ద దింపి వెళ్తున్నారు చెప్పగా మేనేజర్ వంశీ నిర్లక్ష్య ధోరణికి వ్యక్తం చేశారు.2 గంటల నిరీక్షణ తరువాత తనిఖీ చెయ్యడానికి అని రాకేష్ అనే వ్యక్తి వచ్చి తనిఖీ చేసి వచ్చుర్ బాగోలేదు అని చెప్పాడు.మెకానిక్ మండలంలో సిలిండర్లు డెలివరీ చేసే వ్యక్తి ఒక్కరే కావడం గమనార్హం.నిజానికి మండలంలోని దళారులు ఏజెన్సీ కూటమిగా అయి అవినీతికి పాల్పడుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ పరిధికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు ఎటువంటి డెలివరీ చార్జీలు తీసుకోకూడదు అయిన కానీ ప్రజల వద్ద దౌర్జన్యంగా తీసుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ప్రజలకు నిత్యవసరం అయిన గ్యాస్ ఏజెన్సీలో ఎంతో కాలంగా జరుగుతున్న అవినీతిపై అధికారుల నిర్లక్ష్య ధోరణి గురించి ప్రజల్లో ఎన్నో అనుమానాలు ఏర్పడుతున్నాయని అని అన్నారు.

# దొంగ రిజిస్ట్రేషన్ల దందా..!




**మొదటి పేజీ తరువాయి...**

పని వేళలు ముగిశాక రాత్రి వేళ దొంగతనంగా భూ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్న ఆరోపణలు సంచలనంగా మారాయి. సారంగాపూర్ గ్రామానికి చెందిన రైతు కొప్పుల నరేష్ కు సర్వే నం. 103/1, 103/2, 103/3, 104 మరియు వాటి సబ్ డివిజన్లలో భూములు ఉన్నాయి. ఈ భూముల హద్దులు, 16 అడుగుల దారి, నాల, డ్రైనేజీ, ఫారెస్ట్ బౌండరీ విషయంలో తీవ్ర వివాదం నెలకొని ఉంది.

ఈ వివాదం పరిష్కారం అయ్యే వరకు ఎటువంటి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయవద్దని కోరుతూ ఆ రైతు 29 ఆగస్ట్ 2026న మమడ తహసీల్దార్ కి లీగల్ నోటీసు మరియు లిఖితపూర్వక అభ్యంతరం సమర్పించారు. సదరు తహసీల్దార్ ఆ అభ్యంతరాన్ని పట్టించుకోకుండా, వివాదంలో ఉన్న సర్వే నం. 103/3/1/1 లోని 20 గుంటల భూమిని 5 సెప్టెంబర్ 2026న సాయంత్రం 6:30 గంటలకు రిజిస్ట్రేషన్ చేసేశారని బాధిత రైతు ఆరోపిస్తున్నాడు.సాధారణంగా రిజిస్ట్రేషన్ కార్యాలయం పని వేళలు సాయంత్రం 5 గంటలతో ముగుస్తాయి. అలాంటిది 6:30 గంటలకు రిజిస్ట్రేషన్ చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇది పక్కా కుమ్మక్కై చేసిన అక్రమ రిజిస్ట్రేషన్ అని, దొంగతనంగా రాత్రి వేళ చేసిన రిజిస్ట్రేషన్ చెల్లదని వాపోతున్నాడు. దీనిపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ / ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ తహసీల్దార్ పై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చినా పట్టించుకోని ఉన్నతాధికారులు..!

మమడ తహసీల్దార్ పై ఇది ఒక్కటే ఆరోపణ కాదని స్థానికులు అంటున్నారు.

**నకిలీ సర్టిఫికెట్ల జారీ**

తాండ్రా గ్రామం సర్వే నం. 113/2 లోని 3 ఎకరాల అసైన్డ్ (లవణీ పట్టా) భూమి విషయంలో చనిపోని వ్యక్తికి నకిలీ డెత్ సర్టిఫికెట్ (నం. 158) ఆధారంగా, క్షేత్ర విచారణ లేకుండా నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఎఫ్‌ఎంసీ022501706773) జారీ చేశారన్నది ప్రధాన ఆరోపణ. బీసీ-తెనుగోళ్లు వ్యక్తికి కూతురుగా బీసీ-గౌడ్ మహిళను చూపిస్తూ సర్టిఫికెట్ ఇవ్వడం వెనుక భారీ లావాదేవీలు జరిగాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సీసీఎల్ఏ కమిషనర్ కు కూడా ఫిర్యాదు అందింది.

**భూ ఆక్రమణల పరంపర**

16 అడుగుల దారి, నాలా, డ్రైనేజీ, ఫారెస్ట్ బౌండరీ భూములను కూడా పట్టించుకోకుండా సర్వే రిపోర్టు ఇవ్వకుండా కావాలనే జాప్యం చేస్తు ఇష్టారాజ్యంగా రికార్డులు మారుస్తున్నారని రైతులు వాపోతున్నారు.ఇలా రోజుకో అవినీతి ఆరోపణ బయటకు వస్తున్నా, జిల్లా కలెక్టర్, జేసి ,ఆర్డీఓ స్థాయి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అన్నది ప్రజల ప్రశ్న. ఈ తహసీల్దార్ ఫోన్ సీడీఆర్, ఫోన్ పే, గూగుల్ పే లావాదేవీలను పరిశీలిస్తే అసలు దందా బయటపడుతుందని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, జిల్లా కలెక్టర్ స్థానిక తహసీల్దార్ ను వీడియో కాన్ఫరెన్స్ లో సాయంత్రంలోగా దీనిపై సంజాయిషీ ఇవ్వాలని కోరినట్లు సమాచారం.

అక్రమాలకు పాల్పడుతున్న మమడ తహసీల్దార్ పై వెంటనే సమగ్ర విచారణ జరిపి, సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు, మహిళా సంఘాల నేతలు, ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

# పక్కాగా ఓటర్ సవరణ




**మొదటి పేజీ తరువాయి...**

యువరాజ్ మర్మాట్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్మ చౌదరి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకురాలు మాట్లాడుతూ అర్హులైన ఏ ఒక్కరి పేరు జాబితా నుండి తొలగకుండా, అనర్హుల పేరు జాబితాలో ఉండకుండా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న హియరింగ్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న వారు తప్పకుండా అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలలో ఏదైనా ఒకటి సమర్పించవలసి ఉందని, వృద్ధులు, దివ్యాంగులు, ఇతర దేశాలలో ఉన్న వారి ధ్రువపత్రాలను కుటుంబ సభ్యులు సమర్పించే అవకాశం ఉందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆమోదించిన 11 రకాల ధ్రువపత్రాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు అవగాహన కల్పించాలని, తమ బూత్ స్థాయి ఏజెంట్లను హియరింగ్ ప్రక్రియలో భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హియరింగ్ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా చేపడుతున్నామని, నోటీసుల జారీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. హియరింగ్ ప్రదేశము, తేదీని బూత్ స్థాయి అధికారుల ద్వారా ముందుగానే తెలియజేయడం జరుగుతుందని, గ్రామాలలో చాటింపు ద్వారా తెలియ పరుస్తున్నామని వివరించారు. అర్హుల పేరు ఒక్కటి కూడా తొలగిపోకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో మెరిసిన గిరిపుత్రిక!

**రాష్ట్ర స్థాయిలో 247వ ర్యాంకు**

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే సాధ్యం**

**పేద కుటుంబంలో వికసించిన ప్రతిభ**

**వైద్య విద్యకు దాతలు చేయూతనివ్వాలి.**

**పేదలకు మెరుగైన వైద్య సేవలే నా లక్ష్యం: అలేఖ్య**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** పేదరికాన్ని జయించి పట్టుదలతో చదివిన గిరిజన విద్యార్థిని ధరావత్ అలేఖ్య నీట్--2026లో రాష్ట్ర స్థాయిలో 247వ ర్యాంకు సాధించి స్టేట్ బ్యాంక్ 3309 గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ వనపర్తి లో సిటు దక్కడం తన ప్రతిభను చాటుకుంది. పేద కుటుంబం నుంచి వచ్చిన అలేఖ్య సాధించిన విజయం మండలానికి గర్వకారణంగా నిలిచింది. సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి మండలం, జేత్య నాయక్ తండాకు చెందిన అలేఖ్య తల్లిదండ్రులు ధరావత్ బిక్షం -- సులోచన. కూలీ పనులు చేస్తూనే కుమార్తెను ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రుల త్యాగం, ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, అలేఖ్య కృషి కలిసి ఈ విజయానికి కారణమయ్యాయి. ఈ సందర్భంగా అలేఖ్య మాట్లాడుతూ, “మా తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు పడుతూ నన్ను చదివించారు. వారి ఆశయాలను నెరవేర్చడం నా బాధ్యత. వైద్య విద్యను పూర్తి చేసి గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనేదే నా జీవిత లక్ష్యం. మా కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉన్నందున ఎంబీబీఎస్ చదువును కొనసాగించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, దాతలు, సేవా సంస్థలు చేయూత అందించాలని కోరారు. అలేఖ్య విజయం పట్ల గ్రామస్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమె ఉన్నత విద్యకు దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు.

# పేద విద్యార్థుల కోసం రవాణా సౌకర్యం కల్పించాలి

**దివిస్ చైర్మన్ మురళికి వినతి**




**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం,లింగోజిగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో అధిక శాతం మంది పేద, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారని, వారి విద్యాభివృద్ధికి మరింత సహకారం అందించాల్సిన అవసరం ఉందని, ఈ నేపథ్యంలో విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించేందుకు దివిస్ ల్యాబొరేటరీస్ యాజమాన్యం సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించాలని దివిస్ చైర్మన్ మురళికి సోమవారం లింగోజిగూడెం జడ్పిపిహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తే పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలగడంతో పాటు, పాఠశాల హాజరు శాతం కూడా పెరుగుతుందని వారు తెలిపారు.

అదేవిధంగా విద్యార్థులకు అదనపు విద్యా సహకారం అందిస్తున్న విద్యా వాలంటీర్లకు జీతాలు లేదా గౌరవ వేతనాలు అందించేందుకు సంస్థ తరపున సహకారం అందించాలని కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దివిస్ ల్యాబొరేటరీస్ వంటి సంస్థలు సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ముందుకు వచ్చి సహకరిస్తే, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి భవిష్యత్తుకు మంచి పునాది ఏర్పడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దివిస్ ఇన్‌చార్జి గోపి, ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి మాధవ రెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రావి నారాయణరెడ్డి పోరాటం స్ఫూర్తిదాయకం

**సిపిఐ మున్సిపాలిటీ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** తెలంగాణ సాయుధ పోరాటంలో, భారత స్వతంత్ర ఉద్యమంలో విప్లవ యోధులు రావినారాయణరెడ్డి చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమని సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి అన్నారు.సోమవారం రావినారాయణరెడ్డి వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. నైజాం నిరంకుశ పాలనలో నలిగి పోతున్న తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజల్ని ఏకం చేసి నిజాంను తరిమికొట్టి, లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన చరిత్ర రావినారాయణరెడ్డిదని కొరియాడారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు ఎంపీ గా, సాయుధ పోరాట యోధుడిగా ఆయన పోరాటాన్ని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఉడుత రామలింగం, కొండూరు వెంకటేష్, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి కృష్ణ, ఉబ్బు దర్శన్, దాసరి యాదయ్య, గుండబోయిన భాస్కర్, దాసరి మనోహర్ పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించిన రామన్నపేట బిజెపి మండల శాఖ



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకంటి మొగులయ్య, బీజేపీ మండల అధ్యక్షులు బండ మధుకర్‌రెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీజేపీ రామన్నపేట మండల శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా సుమారు 40 లక్షల మంది తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆరోపించారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం హైదరాబాద్ ధర్నాచౌక్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ‘విద్యార్థి మహాధర్నా’కు ప్రభుత్వం అనుమతి నిరాకరించడం, నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్యలని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, విద్యార్థుల సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, విద్యార్థుల సమస్యలకు పరిష్కారం లభించే వరకు బీజేపీ పోరాటం కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు.

# సారంపల్లి మల్లారెడ్డికి సిపిఎం ఘన నివాళి: రైతాంగ సమస్యలపై పోరాటాలకు పిలుపు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సీనియర్ నాయకులు, అఖిలభారత రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మృతికి సిపిఎం తిరుమలగిరి మండల నాయకత్వం ఘనంగా నివాళులు అర్పించింది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఆయన సంతాప సభకు బయలుదేరే ముందు మండల కేంద్రంలో నాయకులు మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల కార్యదర్శి కడారి లింగయ్య మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో వ్యవసాయ రంగానికి 18 గంటల ఉచిత విద్యుత్ అందించాల్సి ఉండగా, కేవలం 9 గంటలు మాత్రమే సరఫరా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని మండిపడ్డారు. కుంటిసాకులు చెబుతూ రైతాంగాన్ని ఇబ్బందుల పాలు చేయడం తగదన్నారు. తక్షణమే స్పందించి 18 గంటల నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా, సూర్యాపేట జిల్లా ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎస్సారెస్పీ రెండవ కాలువ నీటిని వెంటనే విడుదల చేయాలని అధికారులను కోరారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి కాలువ నీరు విడుదల చేయకపోతే, రైతులు, కూలీలు, సామాన్య ప్రజలను ఏకం చేసి ఆందోళనలు, పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

ఈ నివాళి కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, బూరుగుల ప్రభాకర్, పడమటింటి నాగేష్, పానుగంటి శీను, వనం సోమయ్య, పులిమామిడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ముట్రాజ్‌పల్లిలో ఘనంగా ముత్యాలమ్మ 16వ వార్షికోత్సవం



**కౌడిపల్లి/అక్షిత న్యూస్:** కౌడిపల్లి మండలం ముట్రాజ్‌పల్లి గ్రామంలో ముత్యాలమ్మ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్థులు కలిసి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పురవీధుల గుండా బాజా భజంత్రీల నడుమ ఘనంగా ఊరేగించారు. అనంతరం చల్లని పందిరి వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ముట్రాజ్‌పల్లి ప్రజలందరినీ ముత్యాలమ్మ అమ్మవారు చల్లగా చూడాలని, గ్రామంలో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను మరింత పెంపొందిస్తాయని అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ, ముదిరాజ్ సంఘం నాయకులు సున్నం సతీష్ ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాల వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముట్రాజ్‌పల్లి సర్పంచ్ సాలె పద్మ వెంకటేష్, కౌడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ డ్రెస్ పంపిణీ

### పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, కుటుంబ సభ్యులు



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్,సర్వోదయ మిత్ర మండలి ఆధ్వర్యంలో, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఎ.జి.ఎ ఇన్ఫ్రా వారి సహకారంతో వడ్డేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు విలువైన సుమారు 250 ఉచిత పి.టి. డ్రెస్సులను పంపిణీ చేసిన ఫౌండేషన్ చైర్మన్, 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా. దాస్యం అభినవ్ భాస్కర్, కుటుంబ సభ్యులు.

ఈ సందర్భంగా దాస్యం అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యతో పాటు క్రీడా ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు ప్రణయ్ భాస్కర్ సతీమణి సబితా భాస్కర్ , కుమార్తె అపూర్వ భాస్కర్ , పాఠశాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సురేష్ , ఉపాధ్యాయులు, ప్రణయ్ భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు, డివిజన్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

### ఉన్నత స్థానాలకు చేరాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సిరిసిల్ల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సీ ఎస్ ఆర్ కింద అందించిన మంచాలు, బెడ్స్ ప్రారంభం





**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని, ఉన్నత స్థానాలకు చేరాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కింద జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు మొత్తం 150 మంచాలు, బెడ్స్ ఇవ్వగా, సిరిసిల్లలోని కేజీబీవీ విద్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు.



వసతులు, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తదితర అంశాలపై విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని విద్యాలయాల్లో వసతులు, భోజనం పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేశామని తెలిపారు.

కస్తూర్బాగాంధీ విద్యాభివృద్ధికి ఎన్ని సేవలు అందించారని కొనియాడారు. ప్రతి విద్యార్థి నేపథ్యం ఏదైనా.. పుట్టిన ప్రాంతం, ఆర్థిక పరిస్థితి విద్యలో ప్రతిభ చూపేందుకు అడ్డు చూపవని స్పష్టం చేశారు.

ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడవద్దని, పెద్దలను గౌరవించాలని సూచించారు. విలువలు ఉన్న విద్యార్థిగా ఎదగాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని, తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని ఆకాంక్షించారు. ఏదైనా ఉద్యోగం, స్వయం ఉపాధిలో స్థిరపడాలని పేర్కొన్నారు.

సమాజానికి కూడా తిరిగి ఇవ్వాలని, సేవ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.

కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, జీ సీడీఓ పద్మజ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కే రాజీవ్ కుమార్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అసెంబ్లీ ముట్టడి అరెస్టులపై 'బిఆర్ఎస్' ఆగ్రహం.. కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం

### ప్రజావాణిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేసిన మున్సిపల్ చైర్మన్ రఘునందన్ రెడ్డి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ తిరుమలగిరి మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి పోకుండా పోలీసులతో అడ్డుకొని, అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నల్లజెండాలతో రోడ్డుపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

అనంతరం, కాంగ్రెస్ 1000 రోజుల దగా పాలనపై సమరభేరిలో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపు, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీఓ లాజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో నిలదీసే బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల గొంతు నొక్కేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు.

ఈ నిరసన, వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, మాజీ జడ్పీటీసీ ధూపటి అంజలి రవీందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మోడెపు సురేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు లక్ష్మీ యాదగిరి, త్రిశూల్, కో-ఆప్షన్ సభ్యులు పాషా, జావేద్ అలీ, నాయకులు మోడెపు వీరన్న, బర్ల వెంకన్న, యాకుబ్ నాయక్, సికిందర్ నాయక్, మధు, కిషోర్ రెడ్డి, నాగరాజు, రవి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య విలువలను బిఆర్ఎస్ దిగజార్చుతుంది

### "షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్"

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్" సంఘీభావం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** శాసనమండలి సభ్యుడు తాతా మధు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు స్పీకర్ ఛాంబర్‌లో ఆయనను కలిసి సంఘీభావం తెలిపారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. ఒక దళిత స్పీకర్ పట్ల బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరు ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ప్రజాప్రతినిధిపై ఉందని పేర్కొన్నారు. స్పీకర్‌ను పేరుతో దూషించడం, సభలో అనుచితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.

అదేవిధంగా ప్రతిపక్ష నాయకులు స్పీకర్‌ను దూషించడమే కాకుండా పోలీసులపై కూడా చేయి చేసుకున్న ఘటనను ఎమ్మెల్యే శంకర్ తీవ్రంగా ఖండించారు. ప్రజాప్రతినిధులైనా, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించరాదని, పోలీసులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రధానంగా డిమాండ్ చేశారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అండగా ఉంటారని, శాసనసభ గౌరవం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు..

# కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల పక్షపాతి

**ఇందిరమ్మ ఇండ్లతో ప్రజలకు పండగ రోజు**

**తెల్ల రేషన్ కార్డులతో ప్రజల కళ్ళలో చిరునవ్వులు**

**సన్న బియ్యంతో ప్రజల కళ్ళలో ఆనందం**

**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. దుద్దిల్ల శ్రీధర్ బాబు**





**పెద్దపల్లి, అక్షిత ప్రతినిధి:** మంథని మండల పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా పాలన ప్రభుత్వ వచ్చి 1000 అవుతున్న సందర్భంగా మంథని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వెయ్యి రోజుల పాలనలో 15 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఇచ్చినాము. అదేవిధంగా నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినాము 67, 610 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చినాము. ప్రతి ఒక్క కుటుంబానికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాము సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇస్తున్నాము 200 యూనిట్ల కరెంట్ బిల్లు ఉచితంగా ఇస్తున్నాము. సన్న వడ్లకు 500, రూ

బోనస్ కూడా ఇస్తున్నాము మహిళలకు ఉచితంగా ఫ్రీ బస్సు కూడా ఏర్పాటు చేసినాము చదువుకునే విద్యార్థులకు అల్పాహారం కూడా ఇస్తున్నాము మీరు శ్రీధర్ బాబు గురించి మాట్లాడే నైతిక హక్కు టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికి లేదు .ఆయన చేసే అభివృద్ధిని చూసి మీరు ఓర్వలేకనే కుళ్ళుకొని చస్తున్నారు అని ఓడ్నాల శ్రీనివాస్ కొనియాడారు 50 పడకల ఆసుపత్రి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ రోడ్డు వెడల్పు కార్యక్రమము కొత్త మున్సిపల్ ఆఫీసు సింగిల్ విండో బ్యాంకు అదేవిధంగా పెద్దపల్లి టూ కాటారం ఫోర్ లైన్స్ రోడ్ ఇవన్నీ అభివృద్ధి శ్రీధర్ బాబు చేస్తుంటే చూసి ఓర్వలేక అసూయ పడుతున్నారు. ఈ అభివృద్ధి టిఆర్ఎస్ కు కనబడటం లేదా. ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు మూడు సంవత్సరాలు అధికారం లేకపోయేసరికి విచక్షణ రైతంగా మాట్లాడుతున్నారు మరి మీరు ఓడేడు లో బ్రిడ్జి కడితే అది గాలికే కూలిపోయింది మరి దాని గురించి ఏం మాట్లాడుతారు. పుట్ట మధు అంటే మీ అభివృద్ధి ఎట్లుంటదో ప్రజలకు కళ్ళకు కట్టినట్టు కనబడింది దీనిని మేము అభివృద్ధి చేశాం అని మీరు చెప్పుకుంటారు అది ప్రజలు నమ్మాలి కదా ఇంకెక్కడైనా చెప్పండి ఈ మోసపూరితమైన మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు మిమ్ములని. ఇకనుంచి అయినా మీ దుకాణం బందు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ వాళ్లు పుట్ట మధుకు సవాల్ విసిరారు రెండు సంవత్సరాల తర్వాత మంథనిని సర్వతోముఖ సుందరంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ తెలియజేసినారు రాబోయే రెండు సంవత్సరాల తర్వాత ఎలక్షన్లలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదొందిబి మోగిస్తుందని టిఆర్ఎస్ వాళ్లకు తెలియజేసినారు శ్రీధర్ బాబు అంటే ఒక నికాసైన నాయకుడని ఎలాంటి వారికైనా శ్రీధర్ బాబు పని చేసి చూపిస్తాడు అనవసరమైన మాటలు మాట్లాడడని శ్రీధర్ బాబు గురించి మాట్లాడేటప్పుడు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని అనవసరమైన మాటలు మాట్లాడితే సహించేది లేదని పుట్ట మధుపై ఘాటుగా వ్యాఖ్యలు చేశారు ఐలీ ప్రసాద్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్ట మధు మళ్లీ నిన్ను ఓడ గొట్టి మంథని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకె కార్యకర్తలు ఈ నియోజకవర్గ ప్రజలు మళ్లీ పట్టం కడతారని ప్రసాద్ తెలియజేసినారు ఇకనుంచి టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలన్నీ బందు చేసుకోవాలని ప్రజలు మిమ్ముల నమ్మి పరిస్థితి లేదని సహిందర్ రెడ్డి తెలియజేసినారు చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు మున్సిపల్ వైస్ చైర్మన్ సహిందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, సింగల్ విండో మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ నూకల బానయ్య శఘ్యం రాజేష్, రామ్ రాజశేఖర్ మంథని సత్యం ,బూడిది శంకర్, పోల్ శివ, ఊదరీ శంకర్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న ఉద్యమకారుల ఓదార్పు యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**కాశీ బుగ్గ , అక్షిత న్యూస్:** తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఓదార్పు యాత్ర పోస్టర్ ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఓడపల్లి శ్యాం కృష్ణ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ జంక్షన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఓదార్పు యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ ఓడపల్లి శ్యామ్ కృష్ణ మాట్లాడుతూ ఆరు దశాబ్దాల పాటు సాగిన సుదీర్ఘ ఉద్యమంలో వేలాది మందికి పైగా అమరులై లాటి దెబ్బలు, జైలు శిక్షలు, బైండోవర్ కేసులు కేసులు ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారని గుర్తు చేశారు .12 ఏళ్లు గడుస్తున్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని మండిపడ్డారు . ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఉద్యమకారుల సంక్షేమాన్ని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఐక్యవేదిక రాష్ట్ర అడహాక్ కమిటీ సభ్యులు ఎండి చాంద్ పాషా, బోలిశెట్టి అశోక్ , ఎర్రం మనోహర్ రావు , చెన్నూరి నటరాజ్ , రాం పెల్లి శ్రీనివాసచారి , మొలంగూరు నెల్సన్, ఇమ్మడిశెట్టి రాజు , మేకల కృష్ణ ,తొలి దశ ఉద్యమకారులు దాసరి జనార్ధన్ , కొండేటి నారాయణరెడ్డి , ఉద్యమకారులు లింగంపల్లి నూతన ప్రసాద్, గుంపుల మాలతి లత, దేవుని రాజు, బంక కుమారస్వామి, ఆకుల వెంకటేశ్వర్లు , ఎండి ఖాదర్, ఇప్ప రాములు, గద్దల జనార్ధన్, గద్దల కుమారస్వామి, ఆవుల నవీన్ కుమార్ తదితరులు తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు

## యాభై సంవత్సరాల ప్రస్థానానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కళారత్న అవార్డు

**ఫార్మసీ రంగంలో 50 ఏళ్ల ప్రస్థానం.. రామన్నపేట వాసి రాపోలు రమేశ్‌కు కళారత్న**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి :** నేతన్న టీవీ, స్వరాజ్ న్యూస్ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పద్మశాలి ప్రముఖులకు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం హన్మకొండ పట్టణంలోని ఎస్‌వీఎస్ క్యాంపస్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫార్మసిస్ట్ విభాగంలో అర్ధ శతాబ్ద కాలంగా విశ్వసనీయమైన సేవలు, వ్యాపార ప్రతిభను కొనసాగిస్తున్న రామన్నపేట మండల కేంద్రంలోని రమేశ్ మెడికల్ ఁ జనరల్ స్టోర్స్ నిర్వాహకులు రాపోలు రమేశ్‌కు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 'కళారత్న--2026' పురస్కారం అందజేశారు. నేతన్న టీవీ సీఈఓ పులిపాటి రాజేందర్ చేతుల మీదుగా రాపోలు రమేశ్‌ను ఘనంగా అభినందించి, అవార్డుతో సత్కరించారు. ఐదు దశాబ్దాలుగా ప్రజలకు విశ్వసనీయమైన సేవలు అందిస్తూ ఫార్మసీ రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందినందుకు ఈ పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుడా చైర్మన్ శ్రీమతి గుండు సుధారాణి, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కమర్తపు మురళి, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాపోలు రమేశ్‌ను పలువురు పద్మశాలి సంఘం నాయకులు, ప్రముఖులు అభినందించారు.

## మొండిచింత తండాలో ఇందిరమ్మ నూతన గృహ ప్రారంభోత్సవం

**హాజరైన మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యేల్సోజు చామంతి నరేష్, కాంగ్రెస్ నాయకులు**

**కాంగ్రెస్ ప్రజాపాలనలోనే గిరిజన తండాల అభివృద్ధి: నేతలు**



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం మొండిచింత తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూక్య కిషన్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ గృహ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలగిరి మండల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యేల్సోజు చామంతి నరేష్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహ యజమానులకు నూతన వస్త్రాలను సమర్పించి, వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతరం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యేల్సోజు చామంతి నరేష్, మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్ మాట్లాడుతూ.. నాటి ఇందిరా గాంధీ హయాం నుండి నేటి వరకు గిరిజన తండాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమైందని కొనియాడారు. గిరిజన తండాలకు ప్రత్యేక గుర్తింపునిచ్చి, వారి సంక్షేమానికి బాటలు వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పేద ప్రజలు, గిరిజన బిడ్డలందరూ ఆర్థికంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందుతారని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, స్థానిక సర్పంచ్ లావుడియా సరిత బాలాజీ, సర్పంచ్ ధరావత్ రామోజీ, మున్సిపల్ కౌన్సిలర్ తిరుమణి యాదగిరి, కోఆపరేటివ్ డైరెక్టర్లు కిష్టు నాయక్, రామోజీ నాయక్, మాజీ కౌన్సిలర్ భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు జంపాల బిక్షం మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి



యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో: టీఎన్జీవో ల మెడికల్ ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా, జిల్లా అధ్యక్షులు వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 వ తేదీన జరిగే చలో హైదరాబాదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం రోజున పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమం లో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బోనగిరి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షుడు వెంకట రాజు, చీఫ్ అడ్వైజర్ తాజుద్దీన్, జిజిహెచ్ సూపరిండెంట్, జిజిహెచ్ ఉద్యోగులు పాల్గొనడం జరిగింది.

## సామాజిక సేవలో ప్రత్యేక ముద్ర వేస్తున్న చందు - "హెల్పింగ్ హ్యాండ్స్"



వలిగొండ/అక్షిత న్యూస్: సమాజంలో ఆకలితో అలమటించే వారికి, నిరుపేదలకు ఆపన్నహస్తం అందిస్తూ చందు తన 'హెల్పింగ్ హ్యాండ్స్' ఇన్స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు."సేవే పరమావధి" అనే సంకల్పంతో ముందుకు సాగుతున్న చందు, హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా రోజూ ఎంతోమంది పేదలకు ఉచితంగా ఆహారం అందించడం, నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం మరియు అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి ఆర్థిక సహాయం అందించడం వంటి అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కష్టాల్లో ఉన్నవారిని స్వయంగా కలసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. "మనకు ఉన్న దాంట్లో తోటివారికి సహాయం చేయడమే నిజమైన తృప్తి" అని చందు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ సేవలను మరింత మందికి విస్తరింపజేస్తామని పేర్కొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బీజేపీ యత్నం...

### లోకేశ్వరంలో నేతల ముందస్తు అరెస్టు



లోకేశ్వరం, సెప్టెంబర్ 7 అక్షిత న్యూస్ : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బీజేపీ చేపట్టిన 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి బయలుదేరిన ఆ పార్టీ, బీజేవైఎం నాయకులను లోకేశ్వరం పోలీసులు సోమవారం ఉదయం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌కు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న వారిని అడ్డుకుని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు ఒడ్నాల మురళీ, కొందాపురం రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ బొడికె ప్రవీణ్, బీజేవైఎం నాయకుడు సాయిరెడ్డి తదితరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ముందస్తు అరెస్టులను బీజేపీ నాయకులు ఖండించారు. ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు. ఆందోళనలను అడ్డుకోవడం సరికాదని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు...

# హైదరాబాద్‌లో ఉద్రిక్తత

### అసెంబ్లీ' ముట్టడికి యత్నించిన కరీంనగర్ జిల్లా బిజెపి నేతలు

### కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం

### మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అరెస్ట్



కరీంనగర్ అక్షిత బ్యూరో: రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ "ఫీజు బకాయి – బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాదులో తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసెంబ్లీ ముట్టడి కోసం కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేష్ ఆధ్వర్యంలో తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులను పోలీసులు అడ్డుకుని ముందస్తు అరెస్టులు చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తో పాటు మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, కరివేద మహిపాల్ రెడ్డి , పుప్పాల రఘు , బల్బీర్ సింగ్, అడిచెర్ల రాజు , యువర్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ల ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సంఘ నరేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు రాజిరెడ్డి, అనిల్ , చింతం శ్రీనివాస్, హరీష్ , దళిత మూర్ఛ నాయకులు అనిల్ లతో

పాటు పలువురు ముఖ్య నాయకులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. "ప్రభుత్వ నిరంకుశత్వానికి ఈ అరెస్టులే నిదర్శనం"

బీజేపీ నేతల అక్రమ అరెస్టులపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అణచివేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సుమారు 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు



పేరుకుపోవడం వల్ల లక్షలాది మంది నిరుపేద విద్యార్థులు, విద్యాసంస్థలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ప్రభుత్వానికి బకాయలు చెల్లించే ఉద్దేశం ఉందా లేదా అని వారు ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంబిస్తుందని, విద్యార్థుల బకాయిలన్నీ పూర్తిగా చెల్లించే వరకు తాము వెనకడుగు వేసే ప్రసక్తి లేదని , బీజేపీ లడాయి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు.

**"కరీంనగర్లో అసెంబ్లీ కో కన్వీనర్ గుర్రం వెంకటేష్ గౌడ్ అరెస్ట్"**

చలో అసెంబ్లీ కార్యక్రమానికి హైదరాబాద్ తరలి వెళుతున్న ఫీజుల బకాయి.. బిజెపి లడాయి కరీంనగర్ అసెంబ్లీ కో కన్వీనర్ గుర్రం వెంకటేష్ గౌడ్ ను కరీంనగర్ పోలీసులు అరెస్టు చేసి , స్టేషన్ కు తరలించారు . ఈ సందర్భంగా గుర్రం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రశ్నించే గొంతుకులను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థులకు న్యాయంగా ఇవ్వాల్సిన ఫీజు బకాయిలు చెల్లించకుండా, కాంగ్రెస్ సర్కార్ దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు. శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేసేందుకు బిజెపి చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడితే పోలీసులు అక్రమంగా అరెస్టు అరెస్టు చేయించడం ప్రభుత్వానికి తగదన్నారు.

# వెయ్యి రోజుల విఫల పాలనకు నిరసనగా బిఆర్ఎస్ ర్యాలీ ఆందోళన



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

మిర్యాలగూడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు సమావేశమై కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బిఆర్ఎస్ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ, బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్, మండల పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డిఒ ఎస్.రమణారెడ్డి, మండల పరిషత్ లో ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మలకు వినతిపత్రం సమర్పించారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, ఎండి.ఇలియాస్ ఖాన్, ధనావత్ చిట్టిబాబునాయక్, ఎండి.మగ్దూం పాషా, ఎండి.మాజీద్, పద్మశెట్టి కోటేశ్వరరావు, గంగుల బిక్షం, చంద్రశేఖరరావు, రవి, దుర్గాప్రసాద్, మట్టపల్లి సైదులు యాదవ్, ఎండి.షోయబ్, యర్రమల్ల దినేష్, చౌగాని బిక్షంగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జానయ్య, జక్క నాగేశ్వరరావు, సూర్య నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, పిసికె ప్రసాద్, ఎలకాని రమణ, పాశం నరసింహారెడ్డి, పులి జగదీష్, వింజం శ్రీధర్, షహనాజ్ బేగం, పెండ్యాల పద్మ, కోదాటి రమా, పెరుమాళ్ళ ధనమ్మ, లలిత, శ్రీనునాయక్ , తుమ్మల ఫణికుమార్, ఎండి.గయాజ్, ఆయిల్ శ్రీను, ఇక మణిదీప్, శ్రీనాథ్ , పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్ , మధార్ , జిడిఆర్ జానీ, ఎస్డి, శంకర్ నాయక్, మస్తాన్, నూనె రవికుమార్, ముబిన్, ఖలీల్, మాలోత్ రవీందర్ నాయక్, జీవన్, వల్లంపట్ల వినోద్, మర్రి అంజిబాబు, చందు యాదవ్, ఏలుగుబెల్లి, నాగరాజు, నర్ర ముకేశ్ చౌదరి, నాయకులు, ప్రజాప్రతినిధులు, వార్డు ఇన్‌చార్జిలు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 1000రోజుల కాంగ్రెస్ పాలన విఫలమై పాదయాత్ర

**ప్రజావానిలో వందలాది మంది సమస్యలపై నిలదీత**

**అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు**

**అడిషనల్ కలెక్టర్ ఖీమా నాయక్ కు వినతిపత్రం సమర్పణ**




**వనపర్తి అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ 1000రోజుల విఫల పాలనపై ప్రజావానిలో వందలాది మంది సమస్యలపై అధికారులను బిఆరెస్ నాయకులు నిలదీశారు. 1000 రోజుల పాలనపై అడిషనల్ కలెక్టర్ ఖీమా నాయక్ కు బి.ఆర్.ఎస్ శ్రేణులు వినతి పత్రం సమర్పించారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేయడానికి బయలుదేరితే రేవంత్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేశారని బి.ఆర్.ఎస్ నాయకులు వాకిటి.శ్రీధర్,రమేష్ గౌడ్,నందిమల్ల.అశోక్ కలెక్టరేట్ ముందు మెరుపు ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అక్రమంగా అరెస్టు చేసిన బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 1000రోజులలో సంక్షేమ పథకాలు గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను హరిగోస పెడుతుంది కాబట్టి ఎన్నికల ముందు 6గ్యారంటీలు,420హామీలు,13డిక్లరేషన్లు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కటంటే ఒక్క హామీని కూడా అమలు చేయకుండా రైతులను, నిరుద్యోగులను, వృద్ధులను, మహిళలను,విద్యార్థులను,కార్మికులను,రైతు కూలీలను ఉపాధి లేకుండా చేసింది కాబట్టి ప్రభుత్వం వెంటనే వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ప్రజాఉద్యమం ద్వారా ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. రైతు బంధు ఎకరాకు 15వేల ప్రకారం ఎగ్గిట్టిన మూడు కంతులు వెంటనే చెల్లించాలి. 50లక్షల మందిరైతులకు రుణమాఫీ చేస్తాం అని 20లక్షల మంది రైతులకు కూడా మాఫీ చేయలేదు వెంటనే రైతులందరికీ రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా కే. సి.ఆర్ తెచ్చిన రైతు భీమాకు ప్రీమియం కట్టకుండా మంగళం పాడారు వెంటనే రైతు బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దిక్కుమాలిన యాప్ తీసుకొచ్చి యూరియా కొరత సృష్టించి రైతులను రోడ్లమీదికి తీసుకొచ్చింది వెంటనే యాప్ ఎత్తివేసి యూరియా అందుబాటులో ఉంచాలని కోరారు. రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలని తెలిపారు. రైతు కూలీలకు ఏడాదికి 12000వేలు ఇవ్వాలని, సాగునీటి వినియోగంలో ప్రభుత్వం విఫలం, శ్రీశైలం ప్రాజెక్టులో సమృద్ధిగా నీళ్లు ఉన్నా ఎల్నినో పేరిట సాగు జలాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతుంది కావున వెంటనే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. కె.ఎల్. ఐ ద్వారా చివరి ఆయకట్టు వరకు నేటివరకు కూడా సాగు నీళ్లు విడుదల లేదువెంటనే విడుదల చేయాలని సూచించారు. ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం కింద 2500,తులం బంగారం,ఆర్థిక సహాయం, స్కూటీలు,ఆడబిడ్డలకు రక్షణ కల్పించాలని, ఇళ్లులేని ప్రతి వారికి ఇంటిస్థలం,ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి,ఉద్యోగం,జాబ్ క్యాలండర్ అమలు చేయాలని చెప్పారు. విద్యార్థులకు విద్యాభరోసా, పెండింగ్ ఫీజులు చెల్లించాలని, వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులు, బీడీ కార్మికులకు పెంచిన 4వేల పింఛన్లు ఇవ్వాలని కోరారు. ఆటో కార్మికులకు ఏడాదికి 12000ఇవ్వాలని డిమాండ్, బి.సి,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,విద్యార్థి,యువత,రైతు వర్గాలకు ఇచ్చిన డిక్లరేషన్లు వెంటనే అమలు చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు పారిశుధ్యం లోపించి కంపులో మునిగిపోయాయి వెంటనే పారిశుధ్యం చేపట్టాలని కోరారు. ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మా డిమాండ్ల పరిష్కారికాని ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్,గంధం.పరంజ్యోతి కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్ మహిళా నాయకులు కవితా నాయక్, షెమిం బేగం,సీనియర్ నాయకులు ప్రేమ నాథ్ రెడ్డి,బండారు. కృష్ణ,నాగన్నయాదవ్,రఘువర్ధన్ రెడ్డి, దేవర్ల.నరసింహ,మహేశ్వర్ రెడ్డి, గులాం ఖాదర్ ఖాన్,హేమంత్ ముదిరాజ్, సునీల్ వాల్మీకి, సూర్యవంశం.గిరి, జోహెబ్ హుస్సేన్,చిట్యాల. రాము,నందిమల్ల. రమేష్, వెంకట్ సాగర్, మంద.రాము, ఆస్లామ్, శ్రీవాటి.శంకర్, అలీం,తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలు ఏవీ?

**కాంగ్రెస్ సర్కారుపై లోలం శ్యాంసుందర్ ధ్వజం**

**ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ వినతిపత్రం...**

**హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్**



**లోకేశ్వరం, సెప్టెంబర్ 7, అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోలం శ్యాంసుందర్ ఆరోపించారు. ప్రజా సమస్యలు,ప్రభుత్వ హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం లోకేశ్వరం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీఓ సోలామాన్ రాజ్,కు వినతిపత్రం సమర్పించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా లోలం శ్యాంసుందర్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హామీల అమలులో జాప్యం చేయకుండా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సాగర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ చిన్నారావు, మాజీ ఎంపీటీసీ సాయన్న, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, నాయకులు సంజీవ్, అనిల్, ప్రవీణ్, సందీప్, దేవేందర్, శీను, దివాకర్ తదితరులు పాల్గొన్నారు...

## క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

**నగర మేయర్ కొలగాని శ్రీనివాస్**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.నగరంలోని మానేరు విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 70వ ఎస్.జి.ఎఫ్ కరీంనగర్ అర్బన్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ -2026-27 పోటీలను నగర మేయర్ సోమవారం ప్రారంభించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాలురు, బాలికలకు నిర్వహిస్తున్న ఈ కబడ్డీ పోటీలకు కరీంనగర్ అర్బన్ పరిధిలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలకు విద్యార్థుల్లో మంచి ఆదరణ ఉందని, పోటీల్లో పాల్గొనడం ద్వారా గెలుపోటములను సమానంగా స్వీకరించే తత్వం అలవడుతుందని మేయర్ తెలిపారు. క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని కరీంనగర్ నగరానికి, తమ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల చైర్మన్ కె.అనంతరెడ్డి, డైరెక్టర్ సునీతా రెడ్డి, గసిరెడ్డి జనార్దన్ రెడ్డి, అంతటి శంకరయ్య, తుమ్మల రమేష్, బన్సిలాల్, మల్లేష్ గౌడ్, వేణుగోపాల్, దారం గౌతమ్ రెడ్డి, కంకటి అనూప్ కుమార్, క్రీడా నిర్వాహకులు, వివిధ పాఠశాలల నుంచి హాజరైన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** నగరంలోని అన్ని డివిజన్లలో సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం ముందుకు సాగుతోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.నగర పరిధిలోని ఒకటవ డివిజన్ ఆరెపల్లిలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు తదితర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.ప్రజల అవసరాలను గుర్తించి అందుబాటులో ఉన్న మున్సిపల్ సాధారణ నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ఆరెపల్లిలో నిర్మించనున్న సీసీ రోడ్డు వల్ల స్థానిక ప్రజలు, వాహనదారులకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్, మున్సిపల్ అధికారులు, కాలనీ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వద్దు

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై





ప్రత్యేక దృష్టి సారించి, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఒక సమస్య పరిష్కారానికి ఒకటి కంటే ఎక్కువ శాఖల ప్రమేయం ఉన్నప్పుడు ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు అందాయి. ప్రతి అర్జీని పరిశీలించి, అర్హత, నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ అధికారుల ప్రధాన బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, డి.ఆర్.ఓ. రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోటలో బిఆరెస్ నిరసన

## బిఆరెస్ ఎమ్మెల్యేలను అరెస్ట్‌పై ఆగ్రహించిన బిఆరెస్ నేతలు

## కాంగ్రెస్ సర్కార్ కు వ్యతిరేకంగా నినాదాలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ చౌరస్తాలో బిఆరెస్ నాయకులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు బిఆరెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులు వేసుకొని అసెంబ్లీకి వెళ్తుంటే పోలీసులు దౌర్జన్యంతో బిఆరెస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జిలు ధరించి బిఆరెస్ నేతలు నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డిలు మాట్లాడుతూ రాష్టంలో నియంత పాలన సాగుతుందని మహిళా ఎమ్మెల్యేలను పోలీసులు జుట్టుపట్టుకొని లాగించే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వం నేర్పిందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాజ్యాంగ బద్దంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను సైతం రాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ వైఖరి ఎ విదంగా ఉందో ప్రజలు చూస్తున్నారని తెలిపారు. కనీసం మహిళల అని చూడకుండా విచక్షణ రహితంగా పోలీసులతో జుట్టు పట్టి లాగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాపాలన కాదు ఇది రాక్షస పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరెఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన్మద్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజ...

## లబ్ధిదారుల గృహ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్ లలిత భోజన్న

## ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు పిలుపు...



**లోకేశ్వరం,సెప్టెంబర్ 7అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండల పరిధిలోని మన్మద్ గ్రామంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు సోమవారం లబ్ధిదారుల సమక్షంలో స్థానిక గ్రామ సర్పంచ్ లలిత భోజన్న భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి, పనులకు శ్రీకారం చుట్టారు.


ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, నిర్మాణాల్లో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. సొంతింటి నిర్మాణం ప్రతి పేద కుటుంబానికి సామాజిక భద్రతను, ఆత్మగౌరవాన్ని అందిస్తుందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గీతా భవాని, సాయిప్రసాద్, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుప్రియతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్‌రెడ్డి, ఏ. భోజారెడ్డి, డీలర్ భోజారం, పిట్ట రాములు, ఎస్. పందరి, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

# వరి సాగు వివరాలు 10లోగా నమోదు తప్పనిసరి

## క్వింటాలు ధాన్యానికి రూ.500 బోనస్

## ఎంఏఓ ఋష్యేంద్రమణి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఏడు రకాల వరి వంగడాలను సాగు చేసిన రైతులు ఈ నెల 10లోగా తప్పనిసరిగా ఈ ఒక్క పని నమోదు చేసుకుంటేనే ధాన్యంపై క్వింటాలుకు రూ.500 బోనస్ అందుతుందని లేకుంటే కోల్పోవాల్సి ఉంటుందని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ఎం. ఋష్యేంద్రమణి తెలిపారు. సోమవారం విలేఖరులతో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన బిపిటీ -5204, కెఎన్ఎం-1638, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, జెఎస్ఆర్, డబ్ల్యూజిఎల్ -44, కెఎన్ఎం -7715 వరి వంగడాలను సాగు చేసిన రైతులు బోనస్ పొందేందుకు టీ-అగ్రిఫీల్డ్ పోర్టల్‌లో సెప్టెంబర్ 10లోగా తమ సాగు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని లేకుంటే బోనస్ కోల్పోయే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, విత్తనాల కొనుగోలు బిల్లుతో సంబంధిత డీలర్ వద్దనే సాగు వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. సొంత విత్తనాలు లేదా కృషి విజ్ఞాన కేంద్రాల్లో, ఇతర రైతుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసిన రైతులు ఎఓ, ఎఇఓ వద్ద గాని స్వీయ ధృవీకరణ పత్రం సమర్పించి సంబంధిత అధికారులను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చూడాలని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విక్రయాలు ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను నిర్వహించాలని డీలర్లకు సూచించారు. డీలర్లు ఆన్ లైన్ చేయకుంటే ఫిర్యాదు చేయాలని కోరారు. రైతులు నిర్ణీత గడువులోగా తమ సాగు వివరాలను నమోదు చేసుకొని, ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు రూ.500 బోనస్‌ను పొందాలని ఆమె కోరారు.

# దేవుని పడకల్ మరియు పడకల్ గ్రామాల్లో.. శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాల్లో పాల్గొన్న.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

## దేవుని పడకల్ ఆలయ అభివృద్ధికి.. రూ. 2,30,000/-(రెండు లక్షల ముప్పై వేలతో) సహకారం..



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** తలకొండపల్లి మండలం,దేవుని పడకల్ మరియు పడకల్ గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తో కలిసి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సిఓఓసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,దేవుని పడకల్

గ్రామంలోని శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కోసం రూ.2,30,000/- (రెండు లక్షల ముప్పై వేల రూపాయలతో)ముఖ్యంగా ఆలయానికి అవసరమైన గ్రిల్స్‌తో పాటు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ సహకారాన్ని అందించారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు,శ్రీ పోచమ్మ తల్లి అమ్మవారి ఆశీస్సులతో రెండు గ్రామాల ప్రజలు సుఖశాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, దేవుని పడకల్ మరియు పడకల్ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో..సర్పంచ్‌లు సునీత దోకూరి ప్రభాకర్ రెడ్డి,కానుగుల అనిత మల్లేష్, ఉప సర్పంచ్ అంబటి వెంకటేశ్, మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్,వార్డు సభ్యులు స్వామి గౌడ్, సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య,నరసింహ లతో పాటు గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,యువత, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.